
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం, మార్చి 21 2024 పేజీలు : 5

# కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలి

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

నామినేషన్ స్వీకరణ, స్క్రూటినీ, తదితర అంశాలపై చేపట్టాల్సిన చర్యలపై సంభందిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి –20: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో నామినేషన్ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న విడుదలవు తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ ల స్వీకరణ, ఏప్రిల్ 26 న నామినేషన్ ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 లోపు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని, నామినేషన్ల సమయంలో పాటించాల్సిన నియమ, నిబంధనలపై ముందస్తుగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ఫారంలు ఆన్ లైన్ లో, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, అభ్యర్థి నూతన ఫోటో, అఫిడవిట్ తో సహా నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని, నామినేషన్

మిగతా 2లో..

# సిరిసిల్లలో సందడి చేసిన రజాకార్ మూవీ ఫేమ్



సిరిసిల్ల టౌన్: మార్చి 20(ప్రజా జ్యోతి) : సిరిసిల్లలో రజాకార్ సినిమా యూనిట్ సందడి చేశారు. రజాకార్ సినిమా విజయవంతాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా కేంద్రంలోని విమల్ థియేటర్లో సినిమాలో నటించిన ఇంద్రజ, రాజు అర్జున్, బలగం సహదేవ్, గిరి, సత్యనారాయణ, రమణ, శివం, డైరెక్టర్ యాట సత్యనారాయణతో పాటు చిత్రం బృందం థియేటర్ యజమాన్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయోత్సవ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా నటి ఇంద్రజ మాట్లాడుతూ రెండున్నర ఏళ్ళు కష్టపడి సినిమా తీసి, రజాకార్లతో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను డైరెక్టర్ యాట సత్యనారాయణ కళ్ళకు కట్టినట్లు చూపించారని కొనియాడారు. చరిత్ర గుర్తుచేసే ఇలాంటి సినిమాలను అభిమానులు ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. రజాకార్ సినిమా మత చరిత్ర కాదని, గత చరిత్ర అని డైరెక్టర్ నారాయణరెడ్డి గుర్తు చేశారు. ఈ సినిమా

మిగతా 2లో..

# సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు ఏవి?

**సంఘాలకు ఎన్నికలు జరిగి 14 ఏళ్లు కాంగ్రెస్ సర్కార్ పునరుద్ధరిస్తుందా.?**



మంథని, మార్చి 20 (ప్రజా జ్యోతి) సాగునీటి వినియోగదారుల సంఘాలకు 14 ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడే ఏర్పాటు చేసిన ఈ సంఘాల పునరుద్ధరణ పై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆదర్శ రైతుల వ్యవస్థను రద్దు చేసి, రైతుబంధు సమితులను ఏర్పాటు చేశారు. శ్రీరాంసాగర్, కాకతీయ కాల్వలతో పాటు కొత్తగా ప్రాజెక్టుల నిర్మాణం, పునరుద్ధరణ

మిగతా 2లో..



# క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్, మార్చి 20(ప్రజాజ్యోతి): క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం భూషణరావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కేపిఎల్ సీజన్2 ను ఆది శ్రీనివాస్ టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహాభావని పెంపొందిస్తాయని, శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు అవసరమన్నారు. క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. అంతకముందు మండల కేంద్రంలో నూతన కేఫ్, దులూరులో నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్ ను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో

మిగతా 2లో..




## సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు ఏవి?

మొదటిపేజీ తరువాయి..
ప నులు చేపట్టిన ప్రభుత్వం నీటి వినియోగంపై పర్యవేక్షణ కోసం సాగునీటి సంఘాల పునరుద్ధరణ చేపడితే బాగుండే దన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**100 ఎకరాల ఆయకట్టుకు ఓ సంఘం**

సాగునీటి వినియోగదారుల సంఘం ఏర్పాటుకు కనీసం 100 ఎకరాల ఆయకట్టు ఉండాలనే ప్రాతిపదిక అమలు చేశారు. ఆ కాల్వ ఆయకట్టు పరిధిలో ఉండి, 18 ఏళ్లు పైబడిన వారికే ఓటరుగా పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ఆయా సంఘాల పరిధిలోని ఓటర్లు తమ సంఘ ప్రాదేశిక సభ్యుడిని, ప్రాదేశిక సభ్యులంతా చైర్మన్‌ను ఎన్నుకునేవారు. రెండేళ్లకు 1/3 వంతు సభ్యులు పదవీ విరమణ చేసేలా మార్గదర్శకాలు రూపొందించారు.

**ఒక్కో సంఘంలో 12 మంది సభ్యులు**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 180 సాగునీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. ఒక్కో సంఘంలో 12 మంది ప్రాదేశిక సభ్యులున్నారు. ఇలా 10 సాగునీటి సంఘాల చైర్మన్లు, ఓ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌ను ఎన్నుకుంటారు.18 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు ఓ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌ను ఎన్నుకున్నారు. 1997లో తొలిసారి సంఘం ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత 2003లో రెండోసారి నిర్వహించారు.రొటేషన్ పద్ధతిన 2010లో నిర్వహించేందుకు అప్పటి అధికార యంత్రాంగం అవసరమైన ఏర్పాట్లు చేసింది. అనూహ్యంగా ప్రభుత్వం పాత కమిటీలనే మరో ఏడాది (2011 జనవరి) పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత మరో ఏడాది (2012 జనవరి31)కి పెంచుతూ ఆదేశాలిచ్చింది. అనంతరం ఆ ఊసే ఎత్తలేదు.కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రంగంపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టిన నేపథ్యంలో అందులో భాగమైన సాగునీటి వినియోగదారులతో సంఘాలను ఏర్పాటు చేస్తే నీటి వినియోగంపై పర్యవేక్షించే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

## కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలి



మొదటిపేజీ తరువాయి..
సమర్పించే సమయంలో అభ్యర్థికి ఎన్నికల కమీషన్ నిబంధనలు, ఎన్నికల ఖర్చు వివరాలు, రేట్ చార్ట్, ఎన్నికల వ్యయ రిజిస్టర్ లు, ఓటరు జాబితా సంబంధించిన పూర్తి సమాచారం అందజేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతిరోజు వచ్చే నామినేషన్ వివరాలు నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని, అభ్యర్థుల యొక్క అఫిడవిట్ ను ఎవరైనా సవాల్ చేస్తూ కౌంటర్ దాఖలు చేస్తే ఆ వివరాలు సైతం నోటీసు బోర్డులో ప్రదర్శించాల్సి ఉంటుందని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థి తన పేరును బ్యాలెట్ పేపర్ పై తెలుగులో తప్పనిసరిగా ఎలా రాయాలో తెలియజేయాలని, అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల క్రమ సంఖ్య ఉండాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సీసీ కెమెరాలు అందుబాటులో ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ అంశంపై రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ముందస్తుగా డ్రై రన్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, అధికారులు మ్యాన్యువల్స్ పూర్తిగా చదవి ఎన్నికల నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎవరికి పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రామగుండం తహసిల్దార్ కుమార స్వామి, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఆరోగ్య ప్రదాయిని పుచ్చకాయ

**మండే ఎండలకు ఉపశమనం వాటర్ మిలన్**

మంథని, మార్చి 20 (ప్రజా జ్యోతి) మండు వేసవిలో దాహార్తిని తీర్చి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వైద్యులు కూడా సీజనల్ ఫ్రూట్స్ తప్పకుండా తినాలని సూచిస్తున్నారు. ఈ సమ్మర్‌లో ఎక్కువగా దొరికే పండ్లలో మామిడి ముందుగా గుర్తొస్తోంది. ఇది ఫలరాజుగా ప్రసిద్ధి. పుచ్చకాయ కూడా ఈ సీజన్‌లో ఎక్కువగా కనిపిస్తోంది. పుచ్చకాయ ఆరోగ్యానికి చాలా మంచింది. అయితే వీటిలో చాలా రకాలు ఉన్నాయి. ఏది ఆరోగ్యానికి మంచిదనేది గుర్తించడం కొంచెం కష్టంగానే ఉంటుంది. అయితే కొన్ని లక్షణాలను బట్టి పుచ్చకాయ మంచిదో కాదో తెలుసుకోవచ్చు.వడదెబ్బ నుంచి రక్షిస్తుంది పుచ్చకాయ వేసవిలో ఆరోగ్యానికి మేలు చేస్తుంది. శరీరంలోని హీట్‌ను తగ్గిస్తుంది. ఈ సీజన్‌లో ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో పుచ్చకాయ మొదటి స్థానంలో ఉంటుంది. ఇందులో 95 శాతం నీరు ఉంటుంది. కాబట్టి శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. పుచ్చకాయ తినడం వల్ల శరీరం ఉత్తేజంగా ఉంటుంది. అందుకే ఈ సీజన్‌లో పుచ్చకాయ రేట్లు ఎక్కువగా ఉంటాయి.

**పుచ్చకాయ రకాలు**

పుచ్చకాయలో అనేక రకాలు ఉన్నా.. జాతులు మాత్రం రెండో ఉన్నాయి. అందులో ఒకటి ఆడ, మరొకటి మగ. ఆడ పుచ్చకాయ సన్నగా గుండ్రంగా ఉంటుంది. మగ



పుచ్చకాయల పొడుగ్గా, కోడిగుడ్డు ఆకారంలో ఉంటాయి. అయితే ఆడ పుచ్చకాయ చాలా రుచిగా ఉంటుంది. మగ పుచ్చకాయలలో నీరు, గుజ్జు అధికంగా ఉంటుంది.

**పుచ్చకాయ రంగు**

మనలో చాలా మంది పచ్చగా ఉండే పుచ్చకాయలను కొనడానికి ఇష్టపడతారు. అయితే ఇందులో పుచ్చకాయ ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటే బాగా పండిందని గుర్తించాలి. అవే చాలా రుచిగా ఉంటాయి. కొన్ని పుచ్చకాయలైతే తెలుపు, గోధుమ రంగులో మచ్చుల మచ్చలుగా ఉంటాయి.ఈ మచ్చలు ఎంత ముదురు రంగులో ఉంటే ఆ కాయ అంత రుచిని ఇస్తుంది. ఈ మచ్చలు ఏర్పడానికి కారణం తేనెటీగలు.

**తొడిమ**

తొడిను చూసి పుచ్చకాయ రుచిని గుర్తించొచ్చు. తొడమ ఎండిపోయినట్లుగా ఉంటే బాగా పండినట్లు. అలా కాకుండా పచ్చగా ఉంటే అది పండలేదని భావించాలి. పుచ్చకాయపై వేళ్లతో కొట్టడం ద్వారా కూడా అది ఎలాంటిదో గుర్తించొచ్చు. పుచ్చకాయను కొట్టినప్పుడు టక్ టక్ అని శబ్దం వస్తే అది బాగా పండిందని అర్థం. శబ్దం రాకపోతే ఇంకా పడాల్సి ఉంటుంది. ముక్కుతో వాసన చూస్తే తియ్యటి వాసన వస్తే బాగా పడిందని భావించాలి. ఈ కాయలు కుళ్లిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించాలి.

**సమ్మర్.. ఈ ఐదు పండ్లను కచ్చితంగా తినాల్సిందే..!**

**పరిమాణం**

చాలా మంది పుచ్చకాయ సైజును బట్టి ఎంచుకుంటారు. పెద్ద పుచ్చకాయ రుచిగా ఉంటుందని అపోహపడతారు. పుచ్చకాయ రుచికి దాని సైజుకి ఎటువంటి సంబంధం లేదు. కాయ ఏ సైజ్‌లో ఉన్నా పట్టుకున్నప్పుడు బరువుగా ఉండాలి. అలా ఉంటే కాయ లోపల నీళ్లు, గుజ్జు ఎక్కువగా ఉన్నట్లు అర్థం. కాబట్టి బరువు ఎక్కువగా ఉన్న కాయలను కొనుగోలు చేయండి.

**బహిరంగ మార్కెట్లో కిలో రూ. 50**

గతంలో వేసవికాలం సీజన్లో పుచ్చకాయ ఖర్బూజా కాయ సైజును బట్టి రూ.10 నుండి 50 వరకు విక్రయించేవారు. రాను రాను పుచ్చకాయ వాడకం పై ప్రజల్లో అవగాహన ఏర్పడడంతో డిమాండ్ ఏర్పడింది. దీంతో వ్యాపారస్తులు ప్రజల అవసరాలను సొమ్ముచేసుకునేందుకు కిలో రూ. 40 నుండి రూ. 50 వరకు బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నారు. వేసవి తాపాన్ని తీర్చుకోవడానికి ప్రజలు ఎంతైనా చెల్లించి కొనుగోలు చేస్తున్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**



హుజురాబాద్ / ప్రజా జ్యోతి : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చాటాలని, కాంగ్రెస్ అభ్యర్థికి నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీని తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి రాగా వొడితల ప్రణవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడానికి సన్నద్ధం కావాలన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, పార్టీలో కష్టపడి పని చేసే నాయకులకు పార్టీ అండగా ఉంటుందని, సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కన్నబోయిన శ్రీనివాస్యాదవ్. భాషబోయిన మొగిలి, బీఆర్ఎస్ నాయకులు భాషబోయిన మొగిలి, భాషబోయిన సమ్మయ్య, కుర్ర చేరాలు, కుర్ర రాజు, కన్నబోయిన సారయ్య, పూలబోయిన సదానందం, భాషబోయిన సదానందం. బత్తిని సమ్మయ్య, కన్నబోయిన దేవేందర్, కన్నబోయిన మోహన్తో పాటు 50 మంది నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలంపల్లి శ్రీనివాస్రెడ్డి, సొల్లు బాబు, కొల్లూరి కిరణ్ తదితరులున్నారు

# బార్ అసోసియేషన్ ఎన్నికలకు ముగిసిన నామినేషన్లు



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 20 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలకు బుధవారం వరకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసిందని ఎన్నికల అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, పసునూరి శ్రీనివాస్, నల్ల రాజేందర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 28 న నిర్వహించే బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికల కోసం గడిచిన మూడు రోజుల్లో మొత్తం 19 నామినేషన్లు దాఖలు అయ్యాయని అన్నారు. ఈ నెల 22 వ తేదీన జరిగే నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు ప్రకటిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు.

# బిజిగిర్ షరీఫ్ దర్గా లో మాజీ మంత్రి ఈటల జన్మదిన వేడుకలు

**దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు**

జమ్మికుంట, మార్చి20( ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలంలోని బిజీగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి దర్గాలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా బుధవారం రోజున జమ్మికుంట ముస్లిం మైనార్టీ నాయకులు దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించి మత గురువు మౌలానా యాసీన్ చే ప్రత్యేక ప్రార్థనలు చేశారు...ఈ సందర్భంగా మైనార్టీ నాయకుడు మహమ్మద్ నసిరుద్దీన్ మాట్లాడుతూ ఈటల రాజేందర్ ఆయుఆరోగ్యం బాగుండాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో ఈటల రాజేందర్ గెలవాలని దర్గాలో ప్రార్థించామని అన్నారు..ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మొహమ్మద్ నసిరుద్దీన్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ యాకూబ్, మొహమ్మద్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలి

మొదటిపేజీ తరువాయి..
టిపిసిసి మెంబర్ తొట్ల అంజయ్య, మండల అధ్యక్షుడు కాయతి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, మాజీ మండలాధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, కల్లెడ గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు వ్యాగ్యారపు శ్రీహరి, సీనియర్ నాయకులు ఆల్లగొండ లింగం గౌడ్, పులి హరి ప్రసాద్, న్యావనంది శేఖర్, బైర మల్లేష్, బైర దేవ్ యాదవ్, యాగండ్ల రమేష్ గౌడ్, వంగ మహేష్, కున శ్రీనివాస్, అంబటి రాధాకృష్ణ, పూండ్ర నారాయణ, ఊరుమల్ల కృష్ణ చారి, వెలిచాల సత్యనారాయణ, జవ్వాజి రవీందర్, లోక నర్సారెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో సందడి చేసిన రజాకార్ మూవీ ఫేమ్



మొదటిపేజీ తరువాయి...
మతతత్వ సినిమా కాదని, ఏ రాజకీయ పార్టీ చిత్రించిన సినిమా కాదని, ఈ చిత్రాన్ని కుటుంబ సభ్యులకు కలిసి చూసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు చిత్ర బృందం రజాకార్లతో పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.





## అంజన్న సేవలో అడిషనల్ జడ్జి కనకదుర్గ

మల్యాల, మార్చి 20 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని బుధవారం నిజామాబాద్ అడిషనల్ జడ్జి కనకదుర్గ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ అధికారులు వేద పండితులు అర్చకులు ఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## ఉరివేసుకొని వ్యక్తి బలవన్మరణం



మల్యాల, మార్చి 20 (ప్రజా జ్యోతి) : మల్యాల మండలం నూకపెల్లి గ్రామానికి చెందిన సైదులు వంశీ (23) తండ్రి రాజయ్య ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మ చేసుకున్నాడు.మృతుడి తండ్రి రాజయ్య బుధవారం ఉదయం 5.30 గంటల సమయంలో వంశీ రూమ్ లో చూసేసరికి ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వాసుకి తరలించారు. మృతుడు వంశీకి 2 సంవత్సరాల క్రితం ఓబులాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహమై 1 సంవత్సరం క్రితం విడాకులు అయ్యాయని,విడాకులైనవి అప్పటినుండి వంశీ మనస్థాపం చెంది ఒంటరితనంతో బాధపడుతుండేవాడు తండ్రి రాజయ్య తెలిపాడు.ఈ క్రమంలోనే మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు.మృతుడి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు ఎఎస్సై ఆర్ కృష్ణ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యామ్



జమ్మికుంట, మార్చి20( ప్రజా జ్యోతి): మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా షామీర్పేట్ లోని ఆయన నివాసంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యామ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు...రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ నుండి అత్యధిక మెజార్టీ తో ఈటల రాజేందర్ గెలుపు తథ్యం అవుతుందని ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబల్లి సంపత్ రావు, జమ్మికుంట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్రంరాజు సురేందర్ రాజ్,ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి,ఇనగాల రత్నాకర్, బొంతల అమరేందర్, జక్కుల రమేష్, బుర్ర కరుణాకర్ అరవింద్ దేశని రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

బీరుపూర్, మార్చి 20 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అప్పాల జలంధర్ బిఆర్ఎస్ పార్టీ నుండి చెల్ల వెంకటేష్ మామిడిపల్లి ధనుంజయ్ పులి సతీష్ కలమడుగు రమేష్ చెల్లా నగేష్ మారంపల్లి చంద్రయ్య మైలారపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట ఎంపీపీ మసర్తి రమేష్, ఏనుగంటి సామ్రాట్ ఉన్నారు.

### సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో

# విద్యార్థులకు భద్రత ఎక్కడ?

**నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నిర్వహణ**
**వేడి నీళ్లు పడి గాయపడిన ఇద్దరు విద్యార్థులు**
**సంబంధిత అధికారుల పైన చర్యలు తీసుకోవాలి**
**పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్**



జమ్మికుంట,మార్చి20( ప్రజా జ్యోతి): సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భద్రత కరువైందని పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అన్నారు.. జమ్మికుంట మండలంలోని గ్రండ్రాపల్లి లో నిర్వహిస్తున్న సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా అంగిడి కుమార్ మాట్లాడుతూ గంగ్రడపల్లి బిల్డింగ్ ఓనర్ పై చర్యలు తీసుకోవాలి మరియు సంబంధించిన అధికారుల పైన చర్యలు తీసుకొని వేడి నీళ్లు పడి గాయపడిన ఇద్దరు విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు..గురుకుల పాఠశాల భవనం ను పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా ఉండడం వలన విద్యార్థులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు..వర్షం నీరు రావడం వలన దుర్వాసన వచ్చి విద్యార్థులు అనారోగ్యాలకు కూడా గురి అవుతున్నారని, వంటగది నుంచి భోజనం తినే క్రమంలో విద్యార్థులు వెళ్లే మార్గంలో ఎండ తీవ్రత వల్ల విద్యార్థులకు వడదెబ్బ తాకే అవకాశం ఉందని అన్నారు.విద్యార్థుల సంఖ్య అనుగుణంగా క్యాటరింగ్ సిబ్బందిని భర్తీ చేయాలని అన్నారు...విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లను పెంచాలని డిమాండ్ చేశారీ...విద్యుత్ తీగలు కూడా కిందకి వేలాడుతూఉన్నాయని, కరెంట్ షాక్ వచ్చే అవకాశాలు ఉన్నవి వాటిని సేఫ్టీ విధానంలో అమర్చాలని సూచించారు.పా



ఠశాల భవనాన్ని ఖాళీ చేసి అన్ని మౌలిక వసతులు ఉన్నటువంటి భవనానికి మార్చాలని, సొంత భవనాన్ని కూడా నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు గుజ్జుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి

**ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి**
**టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి**



గోదావరిఖని, మార్చి 20 (ప్రజా జ్యోతి) ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నెరవేర్చాలని టిఆర్ఎస్ జిల్లా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.100 రోజుల పరిపాలన పూర్తయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. రామగుండం నియోజకవర్గంలో తమ హయాంలో చేపట్టిన పనులను మాత్రమే ప్రారంభించిందని, కొత్తగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ లేవన్నారు. ఎన్ టి పి సి తో పాటు స్థానిక ప్రధాన చౌరస్తాలో చేపట్టనున్న రోడ్డు వెడల్పు లో భాగంగా ఆశ్రయం కోల్పోతున్న చిరు వ్యాపారులను ఆదుకోవాలని, వారికి తగిన న్యాయం చేయాలని, లేని పక్షంలో తాము ఆందోళనలు చేపడతామని చందర్ హెచ్చరించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. దివ్యాంగులకు పెన్షన్ పెంపు, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి రానున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను హామీలపై ప్రజలు నిలదీయాలని కోరు కంటి పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో తమ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. విలేకరుల ఈ సమావేశంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అభిషేక రావు నాయకులు నడిపల్లి మురళీధర్ రావు,జేవి రాజు, మెతుకు దేవరాజ్, సిహెచ్ మొగిలి, నూతి తిరుపతి, జాహీద్ పాషా, బొడ్డు రవీందర్, కృష్ణవేణి, సంధ్యారెడ్డి, కౌటం బాబు పాల్గొన్నారు.

# బిజెపితోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్**



గోదావరిఖని, మార్చి 20 (ప్రజా జ్యోతి) బిజెపితోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్ తెలిపారు. బుధవారం రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ లో ఓబీసీ సమ్మేళనం నిర్వహించారు.ఈసందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ఓబీసీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. విశ్వకర్మ యోజన ద్వారా బీసీ కులాలలోని చేతివృత్తుల వారికి బ్యాంకుల ద్వారా లోన్స్ ఇప్పించిందని, దేశంలోని ప్రతి పేదవాడికి ప్రధాని వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ డిజిటల్ లావాదేవీలలో నంబర్ వన్ స్థానంలో మన దేశం ఉందని, పార్లమెంట్ రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్ కల్పించారని, రానున్న సాధారణ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సీట్లు సాధించి మోదీ మూడవసారి ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరిస్తారని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ రామగుండం జోన్ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక,జనగామ జోన్ మండల అధ్యక్షులు మామిడి సంపత్,విట్టల్ నగర్ జోన్ మండల అధ్యక్షులు అద్దురి రాజేష్,నాయకులు సల్ల వేణు రెడ్డి,కొలిపాక విజయలక్ష్మి,దుబ్బసి లక్ష్మణ్ పాల్గొన్నారు

### తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం

# రామగుండం రీజియన్ మహాసభలు నేడు



గోదావరిఖని, మార్చి 20 (ప్రజా జ్యోతి) తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రామగుండం రీజియన్ మహాసభలు గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, ఆహ్వాన కమిటీ ప్రతినిధి శైలజ తెలిపారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ మహాసభలకు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం హాజరుకానున్నట్లు చెప్పారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో సింగరేణిలో విధ్వంసం జరిగిందని, సింగరేణిలో పర్మనెంట్ కార్మికుల సంఖ్య తగ్గిపోయిందన్నారు. భూగర్భ గనులను ప్రారంభించకుండా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా టిఆర్ఎస్ దారిలో నడుస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఓసిపిలకు అనుమతులు ఇవ్వకుండా భూగర్భ గనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు, ఉద్యోగులు ,కార్మిక నాయకులు అధిక సంఖ్యలో హాజరై సభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు మిట్టపల్లి కుమారస్వామి, నీరటి రాజన్న, సత్యనారాయణ, జయపాల్, రాయపోషం, అంజన్న, కనకయ్య ,బీరయ్య, శ్రీధర్ ,వేముల అశోక్ పాల్గొన్నారు.



## వేసవిలో మంచినీటి సమస్యలు తలెత్తనివ్వం

సుల్తానాబాద్ మార్చ్ 20( ప్రజా జ్యోతి) వేసవిలో మంచినీటి సమస్యలు తలెత్తనివ్వకుండా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. బుధవారం స్థానిక శివాలయం సమీపాన సిసి రోడ్డు క్రింద మంచినీటి పైప్ లైన్ గత కొన్ని రోజులుగా లీకై నీరు వృధాగా పోతుండడంతో డ్రిల్ మిషన్ సహాయంతో సిసి రోడ్డును కట్ చేసి పైపు లైన్ లీకేజీ మరమ్మత్తులు చేపట్టి యధావిధిగా మంచినీటిని అందిస్తున్నట్లు పేర్కొన్నారు ఎక్కడ లీకేజీ ఉన్న తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేపట్టి మంచినీరు అందించేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ న్యాయవాది కోడం అజయ్




సుల్తానాబాద్ మార్చ్ 20( ప్రజా జ్యోతి) నూతనంగా సుల్తానాబాద్ ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై చిట్ల శ్రావణ్ కుమార్ ను బుధవారం ప్రముఖ న్యాయవాదీ మాజీ సర్పంచ్ కోడం అజయ్ మర్యాదపూర్వకంగా కలిసి బోకియో ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు

## సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు పంపిణీ




బీరుపూర్, మార్చి 20 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల్ తుంగూర్ గ్రామానికి చెందిన వారికి సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు మంజూరు కావడంతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అదేశాల మేరకు ఉమ్మడి సారంగాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసే జితేందర్ యాదవ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 8 మంది నిరుపేదలకు ధూట శారద 20 వేలు బండారి ప్రభాకర్ 20 వేలు శీలం మధుసా 28 వేలు ఇంద్రాల లస్మయ్య 20 వేలు పుట్టపాక లక్ష్మి 22 వేలు కుర్రి కనుకవ్వ 18 వేలు కోట రవళి 14 వేలు సంగ పద్మ 13 వేల 500 వందలు మొత్తం 1,55,500/- మంజూరు అయ్యాయని జితేందర్ తెలిపారు.

## బి బి జి ఇన్ఫ్రా డెవలప్మెంట్ ఆఫీస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 20: ఎన్టిపిసి కృష్ణ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ గౌడ్ ఆధ్వర్యంలో బి బి జి ఇన్ఫ్రా డెవలపర్స్ ఆఫీస్ రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేసి వారికి శుభకాంక్షలు తెలిపినారు, అనంతరం ఎమ్మెల్యేని శాలువా తో సత్కరించారు,,,,ఈ కార్యక్రమం లో కార్పొరేటర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ కరువు

### కల్తీ వాడకంతో రెచ్చిపోతున్న రెస్టారెంట్

గంభీరావుపేట మార్చి 20 (ప్రజా జ్యోతి): గంభీరావు పేట మండలములో కల్తీ ఆహారం రాజ్యమేలుతోంది. నిల్వ ఉంచిన ఆహారాలను విక్రయిస్తూ ప్రజారోగ్యంపై దెబ్బతీస్తున్న విక్రయదారులపై అధికారులు చర్యలు శూన్యం. కల్తీ ఆహారాలు విక్రయం జరగకుండా తీసుకోవాల్సిన అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుంటే కల్తీ రాకెట్లు రెచ్చిపోతున్నారు. ఆహార భద్రత అధికారులు ఫాస్ట్ ఫుడ్ దాబాల్లో బిర్యానీ రెస్టారెంట్లలో నమూనాలను సేకరించాలి. సేకరించిన నమూనాలను ల్యాబ్‌లకు పంపించి వచ్చిన ఫలితాలు ఆధారంగా విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి. అయితే ఈ తీరు ఆచరణలో మాత్రం శూన్యం. పర్యవేక్షించాల్సిన అధికారులే పట్టించుకోకుండా తూతూమంత్రపు దాడులతో మమ అనిపిస్తున్నారు. అసలు మండలానికి ఆహార భద్రత అధికారి ఉన్నట్టా లేనట్టా. మండల కేంద్రము తో పాటు గ్రామాల్లో బిర్యానీ రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వివిధ రకాల మాంసాహార వస్తువులను అందిస్తూ భోజన ప్రియులను ఉర్రూతలూగిస్తున్నారు.కల్తీ ఆహారం కల్తీ వంట సామాగ్రి రాజ్యమేలుతోంది. దీంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది. మండలంలో స్ట్రీట్ ఫుడ్ సెంటర్లు, తినుబండారాలు, టిఫిన్ హోటళ్లు ఉన్నా వాటికి కూడా అనుమతులు శూన్యం రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఫుడ్ హోటళ్లు మితిమీరుతున్నాయి. నాసిరకం ఆహార పదార్థాలను ఇష్టానుసారంగా విక్రయిస్తూ ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. మిగిలిన ఆహారాన్ని ఫ్రిజ్ లలో నిల్వ చేసి విక్రయిస్తుంటే ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందని పలు జనాలు మండిపడుతున్నారు.ఆహార విక్రయాలకు అనుమతి లేదు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆహార పదార్థాల వ్యాపారం ఊపందుకుంది. ఇదే అదునుగా భావించే అనేక రెస్టారెంట్లు, హోటళ్లలో అనుభవం లేని చెఫ్‌లను నియమించుకుని ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు మరియు ఆహార పదార్థాలను విక్రయించే దుకాణాలు ఆహార భద్రత అధికారుల నుండి వివిధ అనుమతులు పొందవలసి ఉంటుంది. అయితే ఈ అనుమతులకు విరుద్ధంగా కొంత మంది ఇష్టపూర్వకంగానే ఆహార విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి నాణ్యత లేని వస్తువులను విక్రయిస్తూ డబ్బు సంపాదనే ధ్యేయంగా ప్రజారోగ్యాన్ని పక్కనబెడుతున్నారు. దాబాలు, రెస్టారెంట్లు, ఫుడ్ హోటళ్లు, టిఫిన్ హోటళ్లు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నా వాటిపై చర్యలు తీసుకోకపోవడంపై పలు



అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇవి ఫుడ్ అవుట్‌లెట్‌లకు సంబంధించిన నియమాలు. ఆహార పదార్థాలను విక్రయించే రెస్టారెంట్లు, తినుబండారాలు, దాబాలు రిజిస్ట్రేషన్‌తో పాటు ఫుడ్ సేఫ్టీ అథారిటీ నుండి లైసెన్స్ పొందాలి. తినుబండారాల దుకాణాల్లో పర్యవేక్షించాలి అనుమతులు లేకుంటే అధికారులు వారికి నోటీసులు జారీ చేయాలి. ఆ తర్వాత కూడా ఇదే తీరు కొనసాగితే ఆ కేంద్రాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేసి తగిన శిక్ష విధించాలి. అంతేకాదు ఏడాదికి ఒకసారి నిర్దిష్ట సంఖ్యలో నమూనాలను సేకరించి ల్యాబ్‌లకు పంపాలి. అధికారులు పట్టింపులేనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజలు ఇప్పటికైనా కల్తీ ఆహారం కల్తీ చేస్తున్న వారిని కఠిన శిక్షించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# వాణి విద్యాలయ విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన

### ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్
### ఆలోచింపజేసిన విద్యార్థుల ప్రతిభ
### మండల విద్యాధికారి బాణాజీ

వేములవాడ మార్చ్ 18 ప్రజాజ్యోతి: విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయి. విద్యార్థుల ప్రదర్శించిన విజ్ఞానిక ప్రదర్శన బళ అనిపిచారని వాణి విద్యాలయం విద్యార్థులను మండల విద్యాధికారి అభినందించారు. బుధవారం వేములవాడ లోని వాణి విద్యాలయం హైస్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులు అట్టహాసంగా ప్రారంభించిన. సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి బాణాజీ, వార్డ్ కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాస్ తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వెలికితీయాలని అన్నారు. తెలియని విషయాలను తెలుసుకోవడమే సైన్స్ అని అన్నారు. ప్రకృతి, పర్యావరణంపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం సైన్స్ ఫెయిర్ లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం



చేశారు. ఈ కార్యక్రమంలో వాణి విద్యాలయం హైస్కూల్ కరస్పాండెంట్ లు బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్, ప్రధాన ఉపాధ్యాయులు బత్తిని రాము, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మమత, రేష్మి, విద్యార్థిని, విద్యార్థులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా జమ్మికుంట వాసి రాంబాబు ఎంపిక

### వన్యప్రాణులు, పక్షులు అద్భుతంగా చిత్రీకరణ
### మంత్ర ముగ్దులను చేసిన రాంబాబు ఫోటోలు

జమ్మికుంట,మార్చి20( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో, "కెమెరా ఐస్" పేరిట హైదరాబాద్ కేబిఆర్ పార్కులో బుధవారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో జమ్మికుంట పట్టణానికి చెందిన ఫోటో గ్రాఫర్ విజయగిరి రాంబాబు ద్వితీయ బహుమతి అందుకున్నారు. అటవీ సంపద, వన్యప్రాణులు, పక్షులను తన కెమెరాలో అద్భుతంగా







నిక్షిప్తం చేసినందుకుగాను ఈ అవార్డు ప్రధానం చేశారు... అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఎంసీపర్గెన్, కన్జర్వేటర్ ఎం శివాని డోగ్రా తదితరులు ఈ అవార్డు అందజేశారు. గతంలో కూడా రాంబాబు ఫోటోగ్రఫీలో ఎన్నో అవార్డ్ లు పొందారు. ఈ సందర్భంగా పలువురు ఫోటోగ్రాఫర్ రాంబాబును అభినందించారు



## రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 20:రామగుండం నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులచే తహసిల్దార్ రామగుండం కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు, బి.ఎల్. ఓల ఇంటి-ఇంటి సర్వే, నూతన ఓటర్ కార్డుల పంపిణి ఇట్టి అంశాలపై పార్టీ ప్రతినిధులతో చర్చించారు. ఇట్టి కార్యక్రమంలో రామగుండం తహసిల్దార్ కుమారస్వామి, అంతర్గాం తహసిల్దార్ రామ్మోహన్, పాలకుర్తి తహసిల్దార్ జ్యోతి, డిప్యూటీ తహసిల్దార్లు ఎం. తిరుపతి, ఎన్. విజయ్ తదితరులు, పాల్గొన్నారు.